# స్వదేశీ జాగరణ్ మంచ్ - తెలంగాణ
# జాతీయ స్వదేశీ సురక్షా ఉద్యమం

**స్వదేశీని అనుసరిద్దాం, సుసంపన్నతను సాధిద్దాం, ఉపాధి అవకాశాలు పెంచుకుందాం :**

ఇప్పుడు భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ. 200 దేశాల్లో భారత్ సాధిస్తున్న 7.1% వృద్ధి రేటే అత్యధికం. అయినా దేశంలో ఉపాధి అవకాశాలు మాత్రం పెరగడం లేదు. ఇంజనీరింగ్, ఇతర వృత్తి విద్యలు చదివినా ఉద్యోగాలు మాత్రం లభించడం లేదు. ఇక ఆ మాత్రం చదువు కూడా లేనివారి పరిస్థితి చెప్పనక్కరలేదు. దీనికి కారణం ఏమిటి? ఈ పరిస్థితికి ఒక కారణం, మన విదేశీ వస్తువుల మోజు. దీనివల్లనే ఉద్యోగావకాశాలు, వ్యాపారాలు సన్నగిల్లుతున్నాయి. చైనాతో సహా విదేశాల్లో తయారైన వస్తువులు మన మార్కెట్లను ముంచెత్తుతున్నాయి. కొన్ని చవకైనవి, మరికొన్ని ఆకర్షణీయమైనవి, ఇంకొన్ని విపరీతమైన ప్రచారపు హోరుతో వచ్చిపడేవి. మనం ఈ విదేశీ వస్తువులు కొంటాం. దీనివల్ల విదేశీ కంపెనీలు ఇబ్బడిముబ్బడిగా డబ్బు సంపాదించుకుంటున్నాయి. మన పరిశ్రమలు మూతపడుతున్నాయి. దీనితో ఉపాధి అవకాశాలు రానురాను తగ్గిపోతున్నాయి. ఆర్థికప్రగతి వేగం పుంజుకున్నప్పటికీ దేశంలో పేదరికం, నిరుద్యోగం తగ్గకపోవడానికి ఇదే కారణం.

రైతుల నుండి భూమిని బలవంతంగా స్వాధీనం చేసుకుని, వారిని కూలీలుగా మార్చి, తక్కువ వేతనానికి ఎక్కువ పని చేయిస్తూ, పర్యావరణాన్ని సైతం కలుషితం చేస్తూ, చైనా నాసిరకమైన, చవకబారు వస్తువుల్ని ఉత్పత్తి చేస్తోంది. ఆ వస్తువుల్ని పెద్ద ఎత్తున భారతీయ మార్కెట్‌లో కుమ్మరిస్తోంది. ఇలాంటి వస్తువుల ద్వారా కోట్లాది రూపాయలు కూడగట్టుకుంటున్న చైనా అందుకు ప్రతిఫలంగా భారత్‌కు ఏమిస్తోంది? భారత్‌లో తీవ్రవాదాన్ని ప్రేరేపిస్తున్న పాకిస్థాన్‌కు అండగా నిలుస్తోంది. మనల్ని సమస్యల సుడిగుండంలోకి నెడుతోంది. 1962లో 43,000 చ.కి.మీ భారత భూభాగాన్ని ఆక్రమించుకున్న చైనా అంతటితో ఆగకుండా, అరుణాచల్ ప్రదేశ్‌లో 90,000 చ.కి.మీ భూభాగం తమదేనంటోంది. భారతభూభాగంలోకి అక్రమంగా ప్రవేశించడం సమస్యలు సృష్టించడం చైనా సైనికులకు నిత్యకృత్యం. చైనా వస్తువుల్ని కొనడం ద్వారా ఆ దేశానికి డబ్బు ఇచ్చి మన భద్రతకు మనమే ముప్పు తెచ్చుకొంటున్నామా? ఒక్కసారి ఆలోచించండి !

## చైనా వస్తువుల్ని ఎందుకు బహిష్కరించాలి?

1. **భారత్‌కు 190 దేశాలతో వాణిజ్య సంబంధాలు ఉన్నాయి. వీటన్నింటిలో చైనాయే అతి పెద్ద వాణిజ్య భాగస్వామి. భారత్ నుండి చైనాకు కేవలం 9 బిలియన్ డాలర్ల వస్తువులు ఎగుమతి అవుతుంటే అక్కడ నుండి మాత్రం 61.7 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులు దిగుమతి అవుతున్నాయి. అంటే ప్రతి సంవత్సరం 52.7 బిలియన్ డాలర్ల వాణిజ్యం నష్టపోతున్నాము.**
2. **ఇలా మన విదేశీమారక ద్రవ్య ఖర్చులో 41% చైనాదేనన్నమాట. పెట్రోలు దిగుమతి ఖర్చును పక్కన పెడితే (చైనా నుండి అసలు పెట్రోలు రాదు) ఈ ఖర్చు 60 % చేరుతుంది.**
3. **చైనా దిగుమతుల ఖర్చు మన వస్తు ఉత్పత్తి రంగపు మొత్తం ఉత్పత్తిలో 24% ఉంటుంది. అంటే చైనా వస్తువుల దిగుమతుల వల్ల మన దేశంలో ఉత్పత్తి, ఉపాధి రంగాల్లో 1/4 వంతు నష్టపోతున్నాము.**
4. **భారీ సబ్సిడీతో, వ్యవసాయదారులు, కార్మికుల దోపిడీ, పర్యావరణ కాలుష్యం చేస్తూ చైనా నాసిరకమైన వస్తువుల్ని పెద్ద సంఖ్యలో తయారుచేసి మన మార్కెట్లలో కుమ్మరిస్తోంది. దీనివల్ల మన పరిశ్రమలు మూతపడుతున్నాయి.**
5. **చిన్న, మధ్యతరహా పరిశ్రమలు మూతపడుతున్నాయి. దానివలన గత 15 ఏళ్ళుగా ఉపాధి అవకాశాలు బాగా తగ్గిపోయాయి. కావున మనం మళ్ళీ వాటిని పునరుద్ధరించుకోవాలి.**
6. **మన అంతర్జాతీయ వాణిజ్యంలో సమస్యలు సృష్టించడం కోసం చైనా ఎన్ఎస్‌జి (న్యూక్లియర్ సప్లయర్ గ్రూప్)లో మన దేశం సభ్యత్వం పొందకుండా అడ్డుకుంటోంది.**
7. **తీవ్రవాదాన్ని ప్రోత్సహించే పాకిస్థాన్‌కు చైనా అన్ని అంతర్జాతీయ వేదికలపై మద్దతునిస్తోంది. పాకిస్థాన్‌లో ఉన్న సింధునది జలాల ఒప్పందాన్ని భారత్ సవరించుకోగానే చైనా బ్రహ్మపుత్ర నదీ జలాలను అడ్డుకుంది.**
8. **పాకిస్థాన్‌ను ముందు పెట్టుకొని ఆఫ్ఘనిస్థాన్ (మన మిత్రదేశం)లో తిరిగి తాలిబన్లు బలం పుంజుకునేట్లు చేస్తోంది చైనా. జైష్-ఎ-మహమ్మద్, దాని నాయకుడు మౌలానా మసూద్ అజర్‌ను అంతర్జాతీయ తీవ్రవాదులుగా ప్రకటించనివ్వకుండా అడ్డుపడుతోంది.**
9. **1962లో మన దేశానికి చెందిన 43,000 చ.కి.మీ. భూభాగాన్ని ఆక్రమించుకుని కూర్చుంది చైనా. అప్పటి యుద్ధంలో 3080 మంది మన సైనికులు ప్రాణాలు కోల్పోయారు.**
10. **ఇప్పుడు అరుణాచల్‌తో పాటు 90,000 చ.కి.మీ. భూభాగం తనదేనంటోంది.**
11. **భారత్‌ను నలువైపుల నుంచి దిగ్బంధనం చేయడానికి చైనా చాలా కాలంగా ప్రయత్నిస్తోంది. మన పొరుగు దేశాలను మనపై ఉసిగొలపడానికి కూడా చూస్తోంది. పాకిస్థాన్‌లో ఏకంగా 62 బిలియన్ డాలర్ల ఖర్చుతో చైనా-పాకిస్థాన్ ఆర్థిక నడవా (చైనా, పాకిస్థాన్ ఎకనమిక్ కారిడార్) నిర్మిస్తోంది. దీనిపట్ల భారత్ తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేసినప్పటికీ ఖాతరు చేయడం లేదు.**

నేడు అమెరికాలో 'అమెరికా వస్తువులే కొనండి, అమెరికన్లకే ఉద్యోగాలు' అనే నినాదం జోరుగా వినిపిస్తోంది. బ్రిక్స్ కూటమి నుండి వైదొలగిన తరువాత బ్రిటన్ ఉద్యోగాలు తమ దేశస్థులకే దక్కేటట్లుగా విదేశస్థులను బయటకు పంపుతోంది. ఆస్ట్రేలియా కూడా అలాంటి చర్యలే చేపట్టింది. ఇతర దేశాల మార్కెట్లను తన వస్తువులతో ముంచెత్తే చైనా కూడా తన దేశీయ మార్కెట్‌ను రక్షించుకునే ప్రయత్నం చేస్తోంది.

కావున మనం కూడా మన దేశీయ మార్కెట్‌ను పరిరక్షించుకునేందుకు స్వదేశీ విధానాన్ని అవలంబించాలి. మన వస్తువులు కాస్త నాణ్యత తక్కువగా ఉన్నా, ఖరీదు ఎక్కువగా ఉన్నప్పటికీ దేశాభివృద్ధి కోసం, మన యువతకు ఉపాధి అవకాశాలు అందడం కోసం స్వదేశీ వస్తువులనే కొందాం.

## చైనాను ఎందుకు వ్యతిరేకించాలి?

అణ్వస్త్ర దేశాలు కావడంవల్ల భారత, చైనాల మధ్య ప్రత్యక్ష యుద్ధం వచ్చే అవకాశాలు చాలా తక్కువ. ప్రస్తుతం సాగుతున్నది వాణిజ్య, ఆర్థిక యుద్ధం. ఇందులో సైన్యం పాత్ర ఏమీ ఉండదు. సామాన్య ప్రజానీకమే ఈ యుద్ధంలో సైనికులు. వారి ఆయుధం విదేశీ వస్తు బహిష్కరణ. దీనినే గాంధీజీ అనుసరించారు. పండిత దీన్‌దయాళ్ ఉపాధ్యాయ, దత్తోపంత్ ఠేంగ్డే ఆహ్వానించారు. మన దేశ సరిహద్దులలో చైనా సృష్టిస్తున్న ఉద్రిక్తతలు, తెచ్చిపెడుతున్న సమస్యలు మరే దేశం నుండి ఎదురుకావడం లేదు. అలాంటి చైనా నుండి మనం పెద్ద ఎత్తున వస్తువులు (విదేశీమారక ద్రవ్య ఖర్చు 41%) దిగుమతి చేసుకుంటున్నాం.

## చైనాకు చెందిన ముఖ్యమైన బ్రాండ్‌లు, సేవలు :

కావున ఇతర బ్రాండ్‌లు లభించినా, లభించకపోయినా చైనా బ్రాండ్ వస్తువులను మాత్రం కొనుగోలు చేయకూడదని నేడు మనమంతా ప్రతిజ్ఞ తీసుకోవాలి. చైనా వస్తువులు వేటినీ కొనరాదని ఇతరులకు కూడా నచ్చచెప్పాలి. నేడు చైనా కొన్ని వస్తువుల్ని మన దేశంలోనే ఉత్పత్తి చేస్తోంది. అందువల్ల నిజానికి అవి చైనా వస్తువులైనా వాటిపై మాత్రం 'మేడ్ ఇన్ ఇండియా' (భారత్‌లో తయారైనది) అనే ఉంటుంది. ముఖ్యంగా మొబైల్ ఫోన్‌ల విషయంలో ఇలా జరుగుతుంది. కావున చైనా బ్రాండ్‌లను గుర్తించడం కోసం వాటి పేర్లు ఇక్కడ ఇస్తున్నాం - లెనోవా, ఒపో, హువాయీ, క్జోమీ, ఎంఐ4, అల్కాటెల్, అమోయీ, బిబికె, కూల్‌ప్యాడ్, కబోట్, జీ5, జియోనీ, హేయర్, హిసెన్స్, కోన్కా, మోటా, జడ్‌టిఈ, లియీకో, మైజూ, వన్‌ప్లస్, క్యూ 360 మొదలైనవి. ఈ బ్రాండ్‌లే కాక ఇతర చైనా వస్తువులన్నింటినీ బహిష్కరించాలి.

- ◆ **జాతీయ కర్తవ్యాన్ని నిర్వర్తించండి ! చైనా వస్తువుల్ని బహిష్కరించండి !!**
- ◆ **చైనా మన సరిహద్దుల్లోకి చొచ్చుకురాకుండా సైన్యం చూస్తుంది !**<br>**మనదేశపు మార్కెట్‌లోకి చైనా వస్తువులు రాకుండా ప్రజలు చూడాలి !**
- ◆ **స్వదేశీ వస్తు స్వీకారం - దేశ సుసంపన్నతకు సోపానం !**<br>**విదేశీ వస్తు బహిష్కారమే దేశ ప్రగతికి పరిష్కారం !**